# ఆపరేషన్ 001



అది సి.బి.ఐ. ఆఫీసు కార్యాలయం!

ఎయిర్‌కండిషన్డ్ గదిలో ఆఫీసర్లకందరికీ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ జరుగుతోంది.

"వెల్!" అంటూ ఉపోద్ఘాతానికి నాందిగా సి.బి.ఐ. డైరెక్టర్ మోహనవంశి ముందుకు వంగాడు.

ఆఫీసర్లంతా చెవులు రిక్కించి ఎలర్టయ్యారు.

మీరంతా జాగ్రత్తగా వినండి. మన డిపార్ట్‌మెంట్‌కి చాలా బాగా ఉపయోగపడతాడని ఓ వ్యక్తి పేరును మన సి.ఐ. హరికృష్ణ సూచించారు. ఆ వ్యక్తి ఎవరో మీకందరికీ తెలుసుకదూ?" అడిగాడు డైరెక్టర్ మోహనవంశి.

తెలుసన్నట్టుగా తలలూపారంతా.

"అతడి నడవడిక చాలా మంచిది. సిగరెట్లు, మత్తుపానీయాలకు చాలా దూరంగా వుంటాడతడు. పరాయి ఆడదానివైపు కన్నెత్తి చూసే వ్యక్తి కాదతడు. మీదుమిక్కిలి అతడో మంచి రచయిత! పేరు గౌతమ్" చెప్పాడు మోహనవంశి.

"అవును సర్! అంతేకాదు. గౌతమ్ ఎప్పుడూ సమాజానికి ఉపయోగపడే రచనలు మాత్రమే చేస్తాడు. విప్లవాత్మక రచనలెప్పుడూ చెయ్యలేదతడు" అన్నాడు సి.ఐ. చక్రవర్తి.

చక్రవర్తి పేరు చెబితే తీవ్రవాదులు గుండెల్లోను, నక్సలైట్ల హృదయాల్లోను, రాడికల్స్ చెవుల్లోను భయంతో రైళ్లు పరుగెదుతున్నంత హోరు వుదుతుంది. చక్రవర్తి అంటే అంత టెర్రర్ వాళ్ళకి. గత ఏడాది ఢిల్లీ ఇంటర్‌పోల్ కార్యాలయంవాళ్లు ప్రత్యేకంగా చక్రవర్తిని ఢిల్లీకి ఆహ్వానించి, అతడిని పాకిస్తాన్ పంపించారు. ఎందుకంటే పాకిస్తాన్ ప్రభుత్వం పంజాబ్ టెర్రరిస్టులను తమ దేశానికి తీసుకువెళ్ళి భారతదేశంలో అలజదులు సృష్టించడంకోసం ప్రత్యేకంగా పంజాబ్ టెర్రరిస్టులకు తమ స్థావరంలో ట్రెయినింగ్ ఇచ్చి, తిరిగి వాళ్లని ఇండియా పంపిస్తోంది. ఆ పాకిస్తాన్ టెర్రరిస్టులకిస్తున్న ట్రెయినింగ్ స్థావరాన్ని నాశనం చెయ్యడం ఇంటర్‌పోల్‌వాళ్ళవల్ల కాలేదు. అందుకే వాళ్ళు ప్రత్యేకంగా చక్రవర్తిని ఢిల్లీ ఆహ్వానించి అతడిని పాకిస్తాన్ పంపించారు. కేవలం మూడురోజుల వ్యవధిలో చక్రవర్తి ఆ పాకిస్తాన్ ట్రెయినింగ్ ఇస్తున్న పంజాబ్ టెర్రరిస్టుల స్థావరాన్ని అతి సులభంగా డైనమెట్లతో పేల్చివేసి, సురక్షితంగా వెనుదిరిగివచ్చాడు. చక్రవర్తి ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం అతడికి పరమవిశిష్ట సేవామెడల్ ఇచ్చి సత్కరించింది.

"అంతేకాదు సార్! ఆ గౌతమ్‌కి పెద్దలంటే చాలా గౌరవం. మన పోలీసువాళ్ళంటే మరీ గౌరవమతడికి. మన కానిస్టేబుళ్ళు ఎక్కడ కనిపించినా వినయంగా వాళ్లకి నమస్కరించి, కాఫీ టిఫిన్లు ఇప్పిస్తాడు. బిల్లుకూడా వాళ్ళని కట్టనివ్వడట" చెప్పాడు సి.ఐ. శ్యామ్‌సుందర్.

సి.ఐ. శ్యామ్‌సుందర్ అంటే పంజాబ్ టెర్రరిస్టులు ప్రత్యేకంగా హడలి చస్తారు. స్వర్ణదేవాలయంలో పంజాబ్ టెర్రరిస్టులు దాక్కుని, పంజాబ్ పోలీసుల మీదికి రోజూ కాల్పులు జరుపుతుండే సమయంలో, పంజాబ్ డి.ఐ.జి. ఆ ఆపరేషన్‌లో పాల్గొనడానికి సి.ఐ. శ్యామ్‌సుందర్‌ని ప్రత్యేకంగా పంజాబ్‌కి ఆహ్వానించాడు. పంజాబ్ డి.ఐ.జి. ఆహ్వానం మేరకు సి.ఐ. శ్యామ్‌సుందర్ అక్కడికి వెళ్ళి పంజాబ్ పోలీసులతో పాటు స్వర్ణదేవాలయంలోకి ప్రవేశించి వందలాదిమంది సిక్కు టెర్రరిస్టులను వధించడమే కాకుండా, వాళ్ల నాయకుడైన బింద్రన్‌వాలేను కూడా తన తుపాకీ గుండ్లకు ఎరచేసి, అతడిని నేలకూల్చిన ఘనుడు శ్యామ్‌సుందర్. అతడికి కూడా ప్రభుత్వం శౌర్యచక్ర బిరుదునిచ్చి గౌరవించింది.

"ఇంతకూ మన డిపార్ట్‌మెంట్‌కి ఆఫీసర్‌గా గౌతమ్‌ని రిక్రూట్ చేసుకోవాలని మీ అందరి అభిప్రా

సారె రామ్ మోహన్ రావు

యమా"

"అవును సార్" అంది ఐశ్వర్య. ఆమె సి.ఐ. స్మగ్లర్ల గుట్టుమట్టులు ఎంక్వయిరీలు తియ్యడంలో ఎక్స్‌పర్ట్. ఆమె పేరు చెబితే స్మగ్లర్లు హడలెత్తిపోతారు.

"ఇంతకూ ప్రస్తుతం ఆ గౌతమ్ ఏంచేస్తున్నాడు" అడిగాడు మరో యస్సై.

"అతడు పోర్ట్‌ట్రస్ట్‌లో టెలిఫోన్ ఆపరేటర్!" చెప్పాడు సి.ఐ. హరికృష్ణ.

"అతడి క్వాలిఫికేషన్!" అడిగాడు ఇంకో ఎస్సై.

"మెట్రిక్ పాసయ్యాడు" అన్నాడు సి.ఐ. హరికృష్ణ.

"ఓస్! ఇంతేనా? కనీసం అతడు గ్రాడ్యుయేట్ కూడా కాదు. అతడిని ఆఫీసర్‌గా తీసుకోవడం ఎలా కుదురుతుంది?" సందేహం వెలిబుచ్చాడు మరో సి.ఐ.

"ఇక్కడ మీరు ఓ విషయం మరచిపోతున్నారు. మన హోమ్ మినిస్టర్ మిశ్రా ఆపరేషన్ 'జీరో జీరో వన్' పథకాన్ని తనే కొత్తగా ప్రతిపాదించారని మీకు తెలీదా?" ప్రశ్నించాడు డైరెక్టర్ మోహనవంశీ. ఆ సి.ఐ. మరి మాట్లాడలేదు.

సి.బి.ఐ. ఆఫీసరు కావాలంటే అతడు పోస్ట్‌గ్రాడ్యుయేట్ అయి వుండాలి. అది తప్పనిసరి. కాని ఆ రూల్‌కి వ్యతిరేకంగా హోమ్‌మినిస్టర్ మిశ్రా దేశభద్ర తను దృష్టిలో వుంచుకుని ఆపరేషన్ జీరో జీరో వన్ అనే కొత్త పథకాన్ని ఒకదాన్ని రూపొందించారు. ఆఫీసర్ హోదాకి సరైన క్వాలిఫికేషన్ లేకపోయినా తెలివితేటలు ... ప్రతిభ ... మంచినడవడిక గల ఏ యువకుడినైనా సి.బి.ఐ. డిపార్ట్‌మెంట్‌లో అపాయింట్ చేసుకోవచ్చు! ఇదీ హోమ్‌మినిస్టర్ కొత్తగా ప్రతిపాదించిన "ఆపరేషన్ జీరో జీరో వన్" పథకం.

ఇంకా రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ జరుగుతూనే వుంది.

ఒక్కొక్కళ్లు ఒక్కొక్కరకంగా గౌతమ్ మీద రకరకాలుగా చర్చించుకోసాగారు.

కొందరు గౌతమ్‌ని అపాయింట్ చేసుకుందామని అంటే–

మరికొందరు ఇంకా ఆలోచిస్తే మంచిదన్నారు.

మొత్తానికి రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్స్ చర్చ ఎటూ తేలలేదు.

అది అప్పటికి అసంతృప్తిగానే ముగిసింది.

"సరే! చర్చ ఎటూ తేలలేదు కాబట్టి ఈ సమావేశాన్ని వచ్చే సోమవారానికి వాయిదా వేస్తున్నాను" అన్నాడు డైరెక్టర్ మోహనవంశీ.

అందరూ సీట్లలోంచి లేచి ఎవరి ఆఫీస్‌రూముల్లోకి వాళ్ళు వెళ్ళిపోయారు.

* * * * *

గౌతమ్ మధ్యాహ్నం డ్యూటీకి బయలుదేరాడు.

గౌతమ్ మంచి అందగాడు. స్ఫురద్రూపి! చూసే కొద్దీ చూడాలనిపించే రూపం అతడిది.

తలదించుకుని నడుస్తున్నాడు గౌతమ్.

ఎదురుగా ఆడవాళ్ళు వస్తున్నా తలెత్తి చూడడం లేదతడు.

అతడి వెనకనే నాలుగడుగుల దూరంలో నడుస్తోంది ఇంద్రజ.

ఆమె అతడిని పరీక్షగా చూసింది.

'అందగాడే' అని అనుకుంది.

అతడు తలదించుకుని నడుస్తున్న తీరుచూసి 'బుద్ధిమంతుడే!' అని కూడా అనుకుంది.

ఓ కిలోమీటర్ దూరం నడిచాక బస్‌స్టాండ్ వచ్చింది.

గౌతమ్ బస్‌స్టాప్‌లో నిలబడ్డాడు.

అతడి పక్కనే నాలుగడుగుల దూరంలో ఇంద్రజ కూడా నిలబడింది.

గౌతమ్ బస్‌స్టాప్ చుట్టూ చూశాడు.

ఇంద్రజ అతడి దృష్టిని ఆకర్షించింది.

'అబ్బ గుంట ఎంత బాగుందో!' అని అనుకున్నాడు.

ఇంద్రజ తలదించుకుని నిలబడింది.

అతడామెను ఆకలిచూపులు చూడసాగాడు.

ఇంతలో సిటీబస్ వచ్చి ఆగింది.

ఇంద్రజ బస్ ఎక్కింది.

ఆమె వెనుకనే గౌతమ్ కూడా స్టెప్‌ఇన్ అయ్యాడు. బస్ రష్‌గా వుంది.

ఇది తనకి మంచి అవకాశం అని అనుకున్నాడు గౌతమ్.

అతడు ఇంద్రజ వెనకే ఆమెను ఆనుకుని నిలబడ్డాడు.

ఆమె ఇబ్బందిగా ఫీలయింది.

వెనక్కి తిరిగి అతడి ముఖంలోకి చూసింది సీరియస్‌గా.

ఆమెతో కళ్లు కలిపి అల్లరిగా నవ్వాడు గౌతమ్.

అప్రయత్నంగానే ఆమె ముఖం చిట్లించుకుంది. మళ్ళీ తలముందుకి తిప్పేసుకుంది.

బస్సు గతుకులరోడ్డులో ఎగుడుదిగుడుగా నడుస్తోంది. ఆ కుదుపులకు జనం ఆటూ ఇటూ వూగుతున్నారు.

ఆ అవకాశాన్ని గౌతమ్ జారవిడుచుకోలేదు. నెమ్మదిగా ఇంద్రజ పిరుదలని కుడిచేత్తో సున్నితంగా రాశాడు.

ఇంద్రజకు కోపం వచ్చింది.

అతడిని లాగిలెంపకాయ కొట్టాలనిపించింది.

అయినా తమాయించుకుంది.

సిటీబస్సు స్టాపులలో ఆగుతూ ముందుకు కదులుతోంది.

గౌతమ్ తన చేయిని ఇంద్రజ వీపుమీద వేసి సునువుగా నిమిరాడు.

ఆమెకు ఒంటిమీద తేళ్లూ జెర్రలూ పాకినట్లనిపించింది.

తరువాత గౌతమ్ ఆమె నడుముమీద చేయివేసి నిమిరాడు. ఆపై తన చేయి అందినంతమట్టుకు ఆమె ఒంటిమీద ఎక్కడపడితే అక్కడ నిమరసాగాడు.

బస్ బాగా జనంతో కిక్కిరిసి వుందేమో! పాసింజరెవరూ గౌతమ్ చర్యలని పట్టించుకోలేదు.

అది గౌతమ్‌కి మరింత అవకాశంగా పరిణమించింది. అతడెక్కడపడితే అక్కడ ఇంద్రజ శరీరాన్ని తడుముతూ తృప్తిపడుతూనే వున్నాడు.

ఇంద్రజ పరిస్థితి ఇరకాటంలో పడ్డట్టయింది.

అయినా ఆమె అతడినేమీ అనలేదు. మౌనంగానే వూరుకుంది.

ఈలోగా కొత్తరోడ్డు రానేవచ్చింది. గౌతమ్ దిగవలసిన స్టాప్ అదే! ఆఖరిసారిగా ఇంద్రజని డాష్‌కొడుతూ బస్ దిగిపోయాడు గౌతమ్. ఇంద్రజ తనని మళ్లీ చూస్తుందేమోనని వెనక్కి వెనక్కి తిరిగి చూసుకుంటూ తన డ్యూటీ స్పాట్ పోర్ట్‌ట్రస్ట్‌వైపు అడుగులు వేసుకుంటూ వెళ్ళిపోయాడు.

'ఇడియట్?' అంటూ కసిగా తిట్టుకుంది ఇంద్రజ.

---

## రెండు రకాలుగా ప్రవర్తించే మగాళ్లకు ఎలా బుద్ధి చెప్పాలి?

---

వీడు తను నివసిస్తున్న ఏరియాలో బుద్ధిమంతుడుగా ప్రవర్తిస్తాడన్నమాట! ఆ ఏరియా దాటగానే ఇతర ప్రదేశాలలో ఆడాళ్లకి ఫోజులు కొడతాడన్నమాట! అందుబాటులో వుంటేనే ఆడదాన్ని అనుభవించాలని చూసే జాదూగాడన్నమాట!

అతడిని మనసులోనే అసహ్యించుకుంది ఇంద్రజ.

ఇలాంటివాడు తమ డిపార్ట్‌మెంట్‌కి పనికిరాడు. అనుమానాలకి, అపనిందలకి, పెనుగాలుల ఉప్పెనలకి తట్టుకునే ధీరోదాత్తుడై వుండాలి! అలాంటివాడు తమ డిపార్ట్‌మెంట్‌కి కావాలి! ఆడది దిగంబరంగా వచ్చి మీదపడినా నరే చలించని ఋష్యశృంగుడులాంటివాడు తమ డిపార్ట్‌మెంట్‌కి కావాలి! అంతేకాని, ఇలాంటి అణాకాణీవాడు కాదు.

వెంటనే ఆమె తరువాత స్టాపులో బస్సు దిగి, పక్కనే వున్న టెలిఫోన్‌బాక్స్‌ని సమీపించి నంబర్ డయల్‌చేసి స్టీచ్ రాగానే కాయిన్ వేసింది.

అటునుంచి "హలో" అంటూ సి.బి.ఐ. డైరెక్టర్ మోహనవంశీ వాయిస్ వినిపించింది. "సార్ గౌతమ్ విషయంలో మన 'ఆపరేషన్ జీరో జీరో వన్' పథకం ఫెయిలయింది. మన డిపార్ట్‌మెంట్‌కి ఏవిధంగానూ పనికిరాడతను. మనం మరో మంచి వ్యక్తికోసం వెతుక్కోవడం మంచిది" చెప్పింది సి.ఐ. ఇంద్రజ.